విశాలాంధ్ర
→ విశాఖపట్నం
→ అనకాపల్లి
→ అల్లూరి సీతారామరాజు

థాంక్యూ సీఎం సార్.. థాంక్యూ అమర్ సార్

విశాలాంధ్ర - కశింకోట: దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకువచ్చి విద్య రంగాన్ని అగ్రస్థానంలో నిలపాలని నిర్ణయించుకున్నారని ఇందులో భాగంగానే ఎనిమిదవ తరగతి విద్యార్థులకు ట్యాబ్లు పంపిణీ చేస్తున్నారని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. కసింకోటలోని డిపిఎన్ బాలుర, బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు అమర్నాథ్ గురువారం టాబ్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం విద్యార్థులకు అందజేస్తున్న ట్యాబ్లు ఎనిమిదో తరగతి నుంచి పదవ తరగతి వరకు ఉపయోగపడతాయని అన్నారు. సుమారు 40 వేల రూపాయల విలువైన ఈ ట్యాబులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి 6 నుంచి 10వ తరగతి వరకు డిజిటల్ క్లాస్ రూములను ఏర్పాటు చేయనున్నామని మంత్రి అమర్నాథ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి మళ్ల బుల్లిబాబు, కశింకోట గ్రామ సర్పంచ్ మంత్రి జయ రజని, కశింకోట ఎంపీపీ కలగా లక్ష్మి గున్నయ నాయుడు, కశింకోట జడ్పీటీసీ దంతులూరి శ్రీధర్ రాజు, కశింకోట వైస్ ఎంపీపీ పెంటకోట జ్యోతి, పెంటకోట శ్రీను, ఉప సర్పంచ్ నడిపల్లి నాయుడు, స్కూల్ సిబ్బంది మరియు వార్డ్ మెంబర్లు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ట్యాబ్‌లతో విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానం

మంత్రి విడదల రజని

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కేవలం రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనలో సాధ్యమని రాష్ట్ర వైద్య ఆరోగ్య, వైద్య విద్య, కుటుంబ సంక్షేమ శాఖ, జిల్లా ఇంచార్జి మంత్రి విడదల రజని పేర్కొన్నారు. గురువారం ఆరిలోవ తోటగరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎనిమిదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఆమె చేతుల మీదుగా బై జూస్ యాప్ కలిగిన ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విద్య, ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యతనిస్తున్నారని, విద్యార్థులు ప్రస్తుత టెక్నాలజీని అందిపుచ్చుకునే విధంగా ట్యాబ్‌లు అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. 2022-23 విద్యా సంవత్సరానికి ప్రభుత్వం ఎనిమిదో తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లను పంపిణీ చేస్తుందన్నారు. జిల్లా కలెక్టర్ డా.ఏ. మల్లికార్జున మాట్లాడుతూ విద్యార్థులకు, ఉపాధ్యాయులకు బై జూస్ ట్యాబ్ లు అందించడం శుభ పరిణామమన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ సుభద్ర, వీఎమ్మార్డీఏ చైర్ పర్సన్ అక్కరమాని విజయ నిర్మల, జిల్లా విద్యాశాఖాధికారిణి ఎల్. చంద్రకళ, జిల్లా పరిషత్ సిఇఓ శ్రీరామమూర్తి, వార్డు కార్పొరేటర్లు, విద్యాశాఖాధికారులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పాలన మా ఘనతే: ఉప ముఖ్యమంత్రి బూడి

విశాలాంధ్ర - కె.కోటపాడు: అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికే దక్కుతుందని ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు అన్నారు. బుధవారం కింతాడ పంచాయితీలో ఉన్న ఆరు శివారు గ్రామాల్లో గడప-గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. తొలుత అధికారులను వెంటబెట్టుకుని ప్రతి గడపకు వెళ్ళి పథకాల అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, విద్యుత్ స్తంభాలను మంత్రి స్వయంగా వెళ్ళి పరిశీలన చేశారు. అనంతరం అంగన్వాడీ కేంద్రన్ని పరిశీలించి చిన్నారులకు పలకలను అందజేశారు. కింతాడ సచివాలయం పరిధిలో వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి నేటవరకూ 16.18 కోట్ల రూపాయలతో వివిధ సంక్షేమ అభివృద్ధి ఫలాలు అందజేసామని, జల్ జీవన్ మిషన్ ద్వారా 2.34 కోట్ల ఖర్చుతో ప్రతి ఇంటికి కుళాయిలు ఏర్పాటు చేసామని అన్నారు. ఆయన వెంట ఎంపీపీ రెడ్డి జగన్ మోహన్, జడ్పీటీసీ ఈర్లే అనురాధ, అధికారులు పాల్గొన్నారు.

గవర్నర్‌కు ఘన స్వాగతం

విశాలాంధ్ర - గోపాలపట్నం: ఒకరోజు పర్యటనలో భాగంగా గురువారం విశాఖపట్నం విమానాశ్రయం చేరుకున్న రాష్ట్ర గవర్నర్ బిశ్వ భూషణ్ హరి చందన్ పర్యటన ముగించుకుని సాయంత్రం తిరిగి విశాఖ విమానాశ్రయం నుండి బయలుదేరి విజయవాడ వెళ్లారు. నగర మేయర్ హరి వెంకట కుమారి, జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున, పోలీసు కమిషనర్ సి.హెచ్.శ్రీకాంత్, రెవెన్యూ డివిజనల్ అధికారి హుసేన్ సాహేబ్, తదితరులు స్వాగతం పలికారు. అనంతరం రాష్ట్ర గవర్నర్ ప్రభుత్వ అతిథి గృహానికి చేరుకున్నారు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లక్ష్మణ్ రెడ్డి, తహశీల్దార్ శ్యాంప్రసాద్‌లు ఘన స్వాగతం పలికారు.

ధాన్యం కొనుగోళ్లు ప్రారంభం

విశాలాంధ్ర - చీడికాడ: మండలంలోని దండిసురవరం గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు నందవరపు రమణబాబు ఆధ్వర్యంలో ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు ఆదేశాల మేరకు గురువారం ఎంపీపీ కూరచా జయమ్మ ధాన్యం కొనుగోలును ప్రారంభించారు. ఈ సందర్భంగా జయమ్మ మాట్లాడుతూ రైతులు వ్యాపారులు, దళారుల చేతిలో మోసపోకుండా తాము పండించిన వరి ధాన్యాన్ని నేరుగా ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద విక్రయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ బివి రాణి, వ్యవసాయ శాఖ ఏఓ శ్రీనివాసరావు, గోవింద్, తులసి పాల్గొన్నారు.

చింతపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్‌గా రాజులమ్మ

విశాలాంధ్ర - చింతపల్లి: చింతపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్‌గా జైతి రాజులమ్మ నియమితులయ్యారు. కొయ్యూరు మండలం నల్లగొండ పంచాయతీ కొప్పుకొండ గ్రామానికి చెందిన రాజులమ్మ వైకాపా నాయకురాలిగా ఆ పార్టీ కార్యక్రమాలలో చురుకుగా వ్యవహరిస్తుండటంతో ప్రభుత్వం ఆదేశాల మేరకు వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ చౌదరి ఆమెను ఈ పదవిలో నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. చింతపల్లి, జీకే వీధి, కొయ్యూరు మండలాలకు సంబంధించిన చింతపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ లో ఆమెతో పాటు మార్కెట్ కమిటీ గౌరవ అధ్యక్షురాలుగా పాడేరు శాసనసభ్యురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, ఉపాధ్యక్షునిగా అరకు చంటిబాబు (ఇర్మియా)లతో పాటు 17 మందిని డైరెక్టర్లుగా నియమిస్తూ మార్కెటింగ్ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది.

పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి

విశాలాంధ్ర - యస్.రాయవరం: పేదల సంక్షేమ కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబూరావు అన్నారు. గురువారం మండలంలో భీమవరం గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం అనే కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఇంటికి తిరిగి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి వైయస్. జగన్మోహన్ రెడ్డి పేదల కోసం ప్రవేశపెట్టిన పథకాలు సక్రమంగా అందే విధంగా సచివాలయం వ్యవస్థ ఏర్పాటు చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రామచంద్రమూర్తి, ఈవోపిఆర్డీ సత్యనారాయణ, వైసీపీ నాయకులు పోలిశెట్టి పెద ఈశ్వరరావు, అద్దేపల్లి నూకినాయుడు, అల్లాడ నాగరాజు, మత్స్యకార సహకార సంఘం చైర్మన్ మాతా గురునాథరావు, సర్పంచ్ మళ్లే లోవరాజు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ గణిత దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - పరవాడ: గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జయంతి పురస్కరించుకుని గొన్న కళాశాలలో గురువారం జాతీయ గణిత దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో కళాశాల సెక్రటరీ గొన్న హేమ చంద్‌నాయుడు పాల్గొని విద్యార్థులకు గణితం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. గణితం ఒక అనివార్య సాధనం అన్నారు. అంతకు ముందు ఆయన శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తృత్వ, వ్యాసరచన, క్విజ్ తదితర పోటీలు నిర్వహించి బహుమతులు అంద జేసారు. బిఎస్ అండ్ హెచ్ విభాగం అధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ పిఎస్ఎన్ మూర్తి, విభాగాధిపతులు తదితరులు పాల్గొన్నారు.



పద్మనాభం: మండలంలో గల కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో శ్రీ రామానుజన్ జయంతిని ఘనంగా నిర్వహించారు. గణిత దినోత్సవం యొక్క ప్రాముఖ్యతను పాఠశాల ప్రిన్సిపాల్ గ్రేస్ లిల్లీ విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా పిల్లలు నృత్యాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో కస్తూరిబా గాంధీ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

మాడుగుల: మండల కేంద్రంలోని విజ్ఞాన్ హైస్కూల్‌లో రామానుజన్ జయంతి గురువారం ప్రిన్సిపాల్ పైలా కొండలరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులచే తయారు చేయబడిన గణిత సంబంధిత పరికరాలు ప్రదర్శించారు. క్విజ్, వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ అర్జున్, మ్యాథ్స్ లెక్చరర్ సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

ఆనందపురం: గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ పుట్టినరోజు సందర్భంగా నవీన్ విద్యానికేతన్‌లో జాతీయ గణిత దినోత్సవం ఘనంగా జరిగింది. నవీన్ విద్యానికేతన్ కరస్పాండెంట్ నవీన్ పెద్దమళ్ళ మాట్లాడుతూ రామానుజన్ చేసిన విశేష కృషికి గుర్తింపుగా భారత ప్రభుత్వం 1962వ సంవత్సరంలో రామానుజన్ 75వ జన్మదినం నాడు స్మారక తపాలా బిళ్ళను విడుదల చేశారన్నారు. ఈ కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయులు పల్లవి, జయలక్ష్మి పాల్గొన్నారు.

సీపీఐ 98వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - విశాఖ: కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) 98వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం విశాలాంధ్ర బుక్ హౌస్ వద్ద సీపీఐ పతాకాన్ని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఐ పార్టీ ఆవిర్భావం నుంచి నేటి వరకు బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తూ రాజ్యాంగ పరిరక్షణకు పాటుపడుతోందని అన్నారు. ఆనాటి స్వాతంత్ర్య సంగ్రామంలో ఎలాంటి పాత్ర లేని నాయకులు నేడు దేశభక్తి పేరుతో అరాచకాలు సృష్టించి, మత విద్వేషాలు సృష్టిస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు క్షేత్రపాల్, బుక్ హౌస్ మేనేజర్ వి ఎ రాజు, సభ్యులు శివప్రసాద్, వి.మూర్తి, అనీల్, ఎ.ఆదినారాయణ, విజ్ఞానంద్, శంకర్ స్వామి, తాతారావు తదితరులు పాల్గొన్నారు.

అనకాపల్లి: మండలంలో వెంకుపాలెం గ్రామ శాఖ ఆధ్వర్యంలో సిపిఐ 98వ వార్షికోత్సవం సందర్భంగా శాఖ కార్యదర్శి ఆడారి చిన అప్పారావు పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి చెల్లూరు నాగరాజు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నాయని నిత్యావసర వస్తువుల ధరలు పెంచి పేద మధ్యతరగతి ప్రజలపై పెనుభారం మోపిందన్నారు. ఈ సమావేశంలో ఆడారి పెద అప్పారావు పోలమ రశెట్టి నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

సుందరయ్య పేట గ్రామంలో శాఖ కార్యదర్శి కామ్రేడ్ బోయిన గోవిందా అరుణ పతాకాన్ని ఆవిష్కరించి 98వ సిపిఐ వార్షికోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిపిఐ నేత రేఖ కళ్యాణం ,మండల కార్యదర్శి చెల్లూరు నాగరాజు ,ఆడారి పెదప్పారావు, చిన అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

పెందుర్తి: సిపిఐ 98వ వ్యవస్థాపక దినోత్సవం మాధవధార 48 బస్టాప్ జంక్షన్ వద్ద గురువారం ఘనంగా జరిగింది. పార్టీ సమితి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు జి.వామనమూర్తి సిపిఐ పతాకాన్ని ఆవిష్కరించారు. సిపిఐ ఉత్తర నియోజకవర్గం కార్యదర్శి పాత్రపల్లి చంద్రశేఖర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26న భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించిందని, తొలినాళ్లలోనే అనేక కుట్రలను, నిర్బంధాలను ఎదుర్కొని దేశంలో పీడిత ప్రజల హక్కుల కోసం శ్రామికులు మహిళలు విద్యార్థులు యువకుల హక్కుల కోసం నిరంతరం పోరాటాలు కొనసాగిస్తూ వస్తుందని అన్నారు.

అలాగే దున్నేవాడికే భూమి దక్కాలని పోరాటం చేసిందన్నారు. ప్రజలు మరింత చైతన్యంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సిపిఐ సాగిస్తున్న పోరాటాల్లో ప్రజలు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉత్తర నియోజకవర్గ సహాయ కార్యదర్శి నెయ్యల నాగభూషణరావు, కంచరపాలెం శాఖ కార్యదర్శి వి. నల్లయ్య ,మాధవధార శాఖ సహాయ కార్యదర్శి జి గౌరీశంకర్ ,పార్టీ సభ్యులు వీరు బాబు, శ్రీనివాస్ ,కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

పాయకరావుపేట: సీపీఐ పార్టీ 78వ ఆవిర్భావ దినోత్సవంలో భాగంగా మండలంలోని సత్యవరం గ్రామంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రావు వెంకట జగ్గారావు పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు బందుల సుబ్బలక్ష్మి, రౌతు రామచంద్ర, గొళ్ల వెంకటేశ్వరరావు, ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఏ ఒక్కరికి అన్యాయం జరగదు

పాడేరు సబ్ కలెక్టర్ అభిషేక్

విశాలాంధ్ర - కొయ్యూరు: అల్లూరి జిల్లా మన్యంలో నిర్మిస్తున్న జాతీయ రహదారి 516 ఈలో భూములు, ఇళ్లు ఆస్తులను కోల్పోయే ఏ ఒక్కరికి అన్యాయం జరగదని ప్రభుత్వ నిబంధనల ప్రకారం అందరికీ నష్టపరిహారం చెల్లించడం జరుగుతుందని పాడేరు సబ్ కలెక్టర్ వి.అభిషేక్ స్పష్టం చేశారు. గురువారం మండలంలోని కాకరపాడు నుండి భీమవరం వలసంపేట మీదుగా రామరాజుపాలెం వరకు రహదారి నిర్మాణంలో భూములు కోల్పోతున్న నిర్వాసితులతో సమావేశమయ్యారు. ఈ ప్రాంతంలో ఎవరెవరికి ఎంత మేర నష్టం వాటిల్లుతుందో స్వయంగా పరిశీలించిన సబ్ కలెక్టర్ ఆయా రైతాంగం ప్రజలతో సమావేశమై ఇప్పటికే సర్వే పూర్తయి భూములు ఆస్తులను కోల్పోయిన వారి ఖాతాల్లో నగదు జమ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక రెవెన్యూ సిబ్బంది జాతీయ రహదారి సర్వేయర్లు పాల్గొన్నారు.

ఆధార్ సీడింగ్‌కు అత్యంత ప్రాధాన్యం

ఐటీడీఏ పీఓ రోణంకి గోపాల క్రిష్ణ

విశాలాంధ్ర - పాడేరు: ఉపాధి హామీ వేతన దారుల జాబ్ కార్డులకు ఆధార్ సీడింగ్ చేయడానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి రోణంకి గోపాల క్రిష్ణ ఆదేశించారు. గురువారం ఐటిడిఏ కార్యాలయం నుండి 11 మండలాల ఇంజనీరింగ్ అధికారులు, గిరిజన సంక్షేమాధికారులు, విద్యాశాఖ, ఐసిడి ఎస్, ఉపాధిహామీ, గృహ నిర్మాణ శాఖ, పంచాయతీ రాజ్, గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఉపాధి హామీ పనులలో లేబర్ మొబలైజేషన్ ఈ వారం తగ్గిందని లేబర్ మొబలైజేషన్ పెంచాలన్నారు. మన బడి నాడు నాడు పనులకు ప్రభుత్వం విడుదల చేసిన రివాల్వింగ్ ఫండ్ను త్వరగా ఖర్చు చేసి పనులు వేగంగా పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో గిరిజన సంక్షేమ శాఖ ఇఇ డివిఆర్ఎం రాజు, పంచాయతీ పిఐయుఇఇలు కె.లావణ్య కుమార్, టి.కొండయ్య పడాల్, గ్రామీణ నీటి సరఫరా విభాగం ఇఇ లీలా క్రిష్ణ, రహదారులు భవనాల శాఖ ఇఇ బాల సుందరబాబు, డ్వామా పిడి రమేష్ రామన్, ఉపాధి హామీ ఎపిడి జె. గిరిబాబు, ఎటిడబ్ల్యూఓ ఎల్.రజని, ఎంఇఓ సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలు

విశాలాంధ్ర -యలమంచిలి: పట్టణ రాజీవ్ గాంధీ క్రీడా మైదానంలో 23 నుంచి ప్రారంభమవనున్న 6వ అంతర్ జిల్లాల రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలను స్థానిక ఎమ్మెల్యే యూ.వి. రమణమూర్తి రాజు (కన్నబాబు) ప్రారంభించనున్నట్లు ఆంధ్రప్రదేశ్ వాలీబాల్ అసోసియేషన్ ఇంఛార్జ్, జిల్లా వాలీబాల్ అసోసియేషన్ కార్యదర్శి, టోర్నమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ జి.వి.వి.ప్రసాద్ రాజు గురువారం తెలిపారు. ఈ నెల 23 నుండి 25 వరకు ఉదయం 7 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు ఈ పోటీలు జరగనున్నాయని, ఆదివారం ఫైనల్ మ్యాచ్ అనంతరం గెలుపొందిన క్రీడాకారులకు ఎమ్మెల్యే, ఎంపీల చేతుల మీదగా అవార్డులు ప్రధానం చేయనున్నారన్నారు. ఈ పోటీలలో 13 జిల్లాల నుంచి రెండేసి టీమ్‌ల చొప్పున మొత్తం 26 టీమ్‌లు పాల్గొనున్నాయని, స్థానిక ఎంపీపి బోదెపు పర్యవేక్షణలో ఈ ఎంపిక పోటీలు జరగనున్నా యన్నారు. ఎంపికైన క్రీడాకారులు వచ్చే నెల 3 నుండి 8 వరకు ఢిల్లీలో జరిగే పోటీలలో పాల్గొన నున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అరేపు గుప్తా, పట్టణ వైసీపీ అధ్యక్షులు బొద్దపు ఎర్రయ్యదొర, వాలీబాల్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్‌లు సత్యనారాయణ (రిటైర్డ్ వ్యాయామ ఉపాధ్యాయులు), గోవింద్ అప్పారావు, పట్టణ సీనియర్ వాలీబాల్ క్రీడా కారులు పి.వీర ప్రజానాయక్, వైసీపీ నాయకులు కొఠారు వెంకటేశ్వరావు, వాసు, షేక్ మాబు తదితరులు పాల్గొన్నారు.

జగన్ పాలన అవినీతిమయం

విశాలాంధ్ర - జి.మాడుగుల: జగన్మోహన్ రెడ్డి పాలనంతా అవినీతిమయంగా ఉందని పాడేరు నియోజకవర్గం టీడీపీ ఇన్‌చార్జి మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి అన్నారు. గురువారం పాలమామిడి పంచాయతీ కొక్కిరాపల్లి గ్రామం, గెమ్మెలి పంచాయితీ భూమిబొద్దు గ్రామాల్లో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం మండల అధ్యక్షులు వంతల కొండలరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. సంక్షేమం పేరు చెప్పి ప్రజలను దోచుకుంటున్న వైసీపీ ప్రభుత్వానికి చరమగీతం పాడాలన్నారు. ఈ సందర్భంగా పలువురు టీడీపీలో చేరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు సోమేలి చిట్టిబాబు, నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షులు బుక్క జగదీష్, మండల అధ్యక్షులు వంతల కొండలరావు, క్లస్టర్ ఇంచార్జిలు వంజరి చిరంజీవి నాయుడు, సోమేలి రవణ బాబు, ఎంపీటీసీ కోర్ర ఈశ్వరరావు, మాజీ సర్పంచ్ పాతును రాములు పాల్గొన్నారు.

రహదారి మరమ్మతులు చేపట్టాలి

విశాలాంధ్ర -మునగపాక: అనకాపల్లి బైపాస్ రోడ్ నుండి అచ్యుతాపురం వరకు వున్న రోడ్డు గోతులమయమైనందున వెంటనే మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేస్తూ సీపీఐ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. మండల కార్యదర్శి కామ్రేడ్ మళ్ల మాధవరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా కార్యదర్శి కామ్రేడ్ బాలేపల్లి వెంకట రమణ, సహాయ కార్యదర్శి కామ్రేడ్ దొరబాబు, పెంట కోటసత్యనారాయణ, రాజు, సతీష్, ఆడారి రామారావు, నరాలశెట్టి సత్యనారాయణ తదితరులు పాల్గొని ప్రసంగించారు. అనకాపల్లి యలమంచిలి రెండు నియోజకవర్గాల ప్రజలకు, ఎస్ ఈ జడ్ పని చేసే వేలాది మంది కార్మికులు నిరంతరం ప్రయాణించే ఈ రోడ్డుపై ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదన్నారు. తక్షణమే మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు.

వార్డుల్లో జెడ్సీ పర్యటన

విశాలాంధ్ర - పెదగంట్యాడ: స్థానిక 75, 64వ వార్డులలో గాజువాక జోనల్ కమిషనర్ సింహాచలం పర్యటించారు. ప్రజలకు తడిచెత్త- పొడిచెత్తపై అవగాహన కల్పిస్తూ వాటిని ఎలా ఉపయోగిస్తారు, ప్రజలు వాటిని ఎందుకు వేరు చేసి అందించాలి విశదీకరించారు. ఈ కార్యక్రమంలో పులి వెంకట రమణారెడ్డి, 64వ వార్డు కార్పొరేటర్ దల్లి గోవింద రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

రైతులకు ఋణాలు పంపిణీ

విశాలాంధ్ర - హుకుంపేట: మండలంలోని గిరిజన రైతులకు కో-ఆపరేటివ్ బ్యాంకు తరపున ఋణాలు పంపిణీ చేస్తున్నట్లు బ్యాంకు చైర్మెన్ కే.రామకృష్టా తెలి పారు. గురువారం మండలంలోని స్థానిక కో-ఆపరేటివ్ బ్యాంకులో సభ్యత్వం కలిగిన 31 మంది రైతులకు రూ.17 లక్షలు ఋణాలు పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. కో-ఆపరేటివ్ బ్యాంకు ద్వారా అందించే సేవలను గిరిజన రైతులు వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ సెక్రటరీ అప్పలనాయుడు, కృష్ణ, ఓల్డా సర్పంచ్ పి.సింహాచలం. తీగల వలస మాజీ ఎంపిటిసి రామారావు తదితరులు పాల్గొన్నారు.

బోరివలస నుంచి రహదారి నిర్మించండి

విశాలాంధ్ర అనంతగిరి: మండలానికి చెందిన బొరిబొరివలస నుండి బొరింగువలస వరకు కొత్త రహదారి మంజూరు చేయుటకు చర్యలు తీసుకోవాలని స్థానిక జెడ్పీటీసీ దీసరి గంగరాజుకు గ్రామస్తులు విన్నవించారు. తమ గ్రామానికి ఎటువంటి రహదారి సౌకర్యం లేదని, ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి తమ గ్రామాలకి రహదారి సౌకర్యం కల్పిం చాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎం మండల నాయకులు నాగులు, గుండు, కొండిబ పంచాయతీకి చెందిన ఎస్.అర్జున్, నగేష్ ఉన్నారు.

రైతుల అభివృద్ధి కృషి

విశాలాంధ్ర - నక్కపల్లి: మండలంలో వేంపాడు పీఏసఎస్ బ్యాంకు నందు చైర్మన్ సూరకాసుల రామలక్ష్మి గోవిందు చేతుల మీదగా రైతులకు నూతన రుణములు అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ రామలక్ష్మి మాట్లాడుతూ రైతు అభివృద్ధి కోసం పనిచేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యులు లోడగల చంద్రరావు, వెలగా బాబ్జి, బ్యాంక్ సెక్రటరీ సత్యనారాయణ, బ్యాంక్ డైరెక్టర్ సత్యనారాయణ, అంజమ్మ, రావి ఈశ్వరరావు, రావి బాబురావు, వంక కృష్ణ, మొల్లి శ్రీను పాల్గొన్నారు.

పాఠశాలలో గీతం ఎన్ఎస్ఎస్ కార్యక్రమం

విశాలాంధ్ర - మధురవాడ: గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆవ్ బిజినెస్ జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్యర్యంలో స్థానిక అక్కాయ్యపాలెం ప్రాథమిక పాఠశాలలో ఐలవ్ మై స్కూల్ అనే ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్.ఎస్. ఎస్.కో- ఆర్డినేటర్ ఎ.శ్రీనివాస్, ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ షేక్ షంషుద్దీన్ ఆధ్వర్యంలో కెరీర్ గైడెన్స్‌తో పాటు వివిధ పోటీలను నిర్వహించి బహు మతులను అందజేశారు. గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ విద్యార్థులు నిర్వ హించిన ఈ కార్యక్రమాన్ని డీన్ ప్రొఫెసర్ అమిత్ భద్ర అభినందించారు.

గంజాయి తోటలు ధ్వంసం

విశాలాంధ్ర - ముంచింగిపుట్టు: అల్లూరి జిల్లా ఏఓబీ సరిహద్దు ప్రాంతమైన ముంచంగిపుట్టు మండల ఎస్సై కె.రవీంద్ర ఆధ్వర్యంలో గురువారం భారీగా గంజాయి తోటలను స్థానిక పోలీసులు ఏపీఎస్పీ పోలీసులు ధ్వంసం చేశారు. మం డలంలోని ఆంధ్రా ఒడిశా సరిహద్దు ప్రాంతాలైన దోడిపుట్టు, బరడ పంచాయతీలకు చెందిన చిన్న సిందిపుట్టు, పెద్ద సిందిపుట్టు, అల్లంగివడ, కుతుడ, ముక్కిపుట్, దోడిపుట్ తదితర గ్రామాల్లో సుమారుగా 40 ఎకరాల్లో గంజాయి సాగును చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. సుమారు 40 ఎకరాల్లో సాగైనా గంజాయి మొక్కలను నరికి వేశారు. నరికిన గంజాయి మొక్కలు ఒకచోట పోగు చేసి నిప్పంటించి తగలబెట్టారు. ఈ దాడుల్లో స్థానిక పోలీసులు ఏపీఎస్పీ పోలీసులు పాల్గొన్నారు.

చిత్రకొండ వరకు మెయిల్ బస్సు



విశాలాంధ్ర - సీలేరు: నర్సీపట్నం నుంచి సీలేరు వరకు నడుస్తున్న ప్రైవేటు మెయిల్ బస్సు సర్వీసు ఆంధ్రా ఒడిశా సరిహద్దు చిత్రకొండ వరకు పొడిగించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ బస్సు నర్సీపట్నంలో ప్రతీరోజు తెల్లవారు జామున 4 గంటలకు బయలుదేరి చింతపల్లి మీదుగా సీలేరుకు 10.30 గంటలకు చేరుకుంటుంది. తిరిగి సీలేరులో 11 గంటలకు బయలుదేరి సాయంత్రం 4 గంటలకు నర్సీపట్నం చేరుకుంటుంది. చిత్రకొండ, కాట్రగెడ్డ, పిల్లిగెడ్డ మీదుగా సరిహద్దులోని ప్రధాన రహదారి వరకు బిటి రోడ్డు దారుణంగా ఉండటంతో తరచూ మరమ్మత్తులకు గురి కావడంతో కొన్నాళ్ల క్రితం ఈ సర్వీసును సీలేరు వరకే పరిమితం చేశారు. జెన్‌కో అధికారులు రహదారి సౌకర్యంపై తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులపై ఒత్తిడి తేవడంతో కాట్రగెడ్డ వరకు ఆంధ్ర ప్రభుత్వం, అక్కడ నుంచి చిత్రకొండ వరకు ఒడిశా ప్రభుత్వం రహదారి నిర్మాణం చేపట్టింది. దీంతో సరిహద్దు ప్రజల విజ్ఞప్తి మేరకు మళ్లీ ప్రైవేటు మెయిల్ బస్సు సర్వీసును చిత్రకొండ వరకు పొడిగిస్తూ బస్సు యాజమానులు నిర్ణయం తీసుకున్నారు.

మహారాజశ్రీ విజయవాడ
3వ అదనపు జూనియర్ సివిల్ జడ్జీ వారి కోర్టులో
ఓ.ఎస్. నెం. 275/2022

పిటీషన్:
నర్మినేని విరాట్ .... వాది

మరియు

వైట్ల రామచంద్రరావు మరియు ముగ్గురు ప్రతివాదులు .... ప్రతివాదులు

అడ్రస్: వై. శాంతి (నాల్గవ ప్రతివాది), ఆఫీస్, రెడ్ షెల్టర్ రిటైల్ ప్రైవేట్ లిమిటెడ్, శేషు టవర్స్, బాలయ్య శాస్త్రి లే అవుట్, సీతమ్మ ధార, విశాఖపట్నం.

పై నెంబర్ దావాను పైన తెలిపిన వాది పైన తెలిపిన ప్రతివాదులపై విజయవాడ 3వ అదనపు జూనియర్ సివిల్ జడ్జీ వారి కోర్టులో దాఖలు చేసి ఉన్నారు. సదరు దావాలో నాల్గవ ప్రతివాది శ్రీ కోర్టు వారు పంపిన కోర్టు సమన్లు తీసుకోకుండా కాలయాపన చేయుచున్నందున, వార్తా దినపత్రికలో బహిరంగ ప్రకటన ద్వారా సమన్ల అమలు నిమిత్తం పైన తెలిపిన కోర్టు వారు అనుమతి తెలిపి ది. 30-12-2022 తేదిన దావాను వాయిదా వేసినారు. కావున సదరు వాయిదా తేది అయిన ది. 30-12-2022 తేదీన ఉదయం గం. 10.30 నిముషాలకు పైన తెలిపిన కోర్టులో పైన తెలిపిన సదరు నాల్గవ ప్రతివాది స్వయంగా గానీ, న్యాయవాది ద్వారా కాని హాజరయ్యి వారికి గల ఆక్షేప ణలు తెలియ చేసుకోవలెను లేనియెడల సదరు ప్రతివాది పరోక్షంలో తీర్మానించబడును అని తెలియచేయటమైనది.

వాయిదా తేది. 30.12.2022

/// పై కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం ///

నర్మినేని నవకిషోర్, అడ్వకేట్
డి.నెం.14-482, శివసాయి రెసిడెన్సీ,
నవ రోడ్, ఫస్ట్ ఫేస్, మహాదేవపురం కాలనీ,
కానూరు, విజయవాడ - 520007
సెల్: 9440260781

విజయవాడ
22-12-2022

మోడీ ప్రభుత్వాన్ని గద్దె దింపాలి

విశాలాంధ్ర - విశాఖ: బ్రిటిష్ సామ్రాజ్యవాద నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని, దున్నేవాడికే భూమిపై హక్కు కల్పించాలని రాజాభరణాలు రద్దు, జాతీయ బ్యాంకులు, పరిశ్రమలు కావాలని దేశ వ్యాప్తంగా పోరాటాలు నిర్వహించిన ఘనత సిపిఐకే దక్కుతుందని ఏఐటీయూసీ రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యులు జి.వామనుమూర్తి అన్నారు. సిపిఐ 98వ వార్షికోత్సవం సందర్భంగా అక్కయ్యపాలెం 80 ఫీట్ రోడ్డు, శ్రీనివాస్ నగర్ ఆర్చ్ వద్ద సిపిఐ ఎర్రజెండాను కామ్రేడ్ రావి కృష్ణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పోటీ పడి బియ్యం, కాయగూరలు, పప్పులు, వంటనూనె, డీజిల్, పెట్రోల్, వంటగ్యాస్, ఇంటి పన్ను, విద్యుత్తు చార్జీలు, చెత్త పన్ను పెంచి ప్రజలపై ఆర్థిక భారాలు వేస్తున్నాయని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో ప్రధాన నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని గద్దె దింపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్టాండ్ అధ్యక్షులు కాంద్రేకుల రాము, కోటి, ఎస్ రాము, అప్పారావు, ఎస్ నీలకంఠం, జి గోవిందు, శ్రీను, ఎస్ అఖిల్, జి రవి, జై గణేష్ కుమార్, వై వెంకట్, మైలపల్లి సోంబాబు తదితరులు పాల్గొన్నారు.

కేన్సర్‌పై గీతం పరిశోధనలు అత్యుత్తమం

విశాలాంధ్ర - మధురవాడ: గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో కేన్సర్ పై జరుగుతున్న పరిశోధనలు అత్యుత్తమంగా ఉన్నాయని యూనివర్సిటీ ఆఫ్ నార్త్ టెక్సాస్ హెల్త్ సైన్స్ సెంటర్ నిపుణులు ప్రొఫెసర్ జె.కె.విశ్వనాథ్, ప్రొఫెసర్ లావణ్య ప్రశంసించారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయాన్ని గురువారం సందర్శించి గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ దయానంద సిద్దవట్టం, జిమ్‌సర్ ప్రోవైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ బి.గీతాంజలి, గీతం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్, గీతం రీసెర్చ్ అండ్ డవలప్‌మెంట్ సెల్ డైరక్టర్ ప్రొఫెసర్ రాజా ఫణి పప్పు, గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ మరియు గీతం స్కూల్ ఆఫ్ ఫార్మశీ పరిశోధకులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా నార్త్ టెక్సాస్ యూనివర్సిటీ ప్రొఫెసర్ కె.విశ్వనాధ మాట్లాడుతూ అమెరికాలోని వైద్య సమాచార నిర్వహణకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మెషిన్ లెర్నింగ్ కన్సోర్టియం (ఎయిమ్) తరుపున ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డు డేటా సమీకరణ, పరిశోధనల వివరాలను తెలియజేశారు. గీతంలో జరుగుతున్న కేన్సర్ పరిశోధనలు అంతర్జాతీయ ప్రమాణాలతో ఉన్నాయని, పరిశోధకులకు అవసమైన సహకారం అందిస్తామని తెలిపారు. గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ దయానంద సిద్దవట్టం మాట్లాడుతూ గీతంలో 1500 మంది పరిశోధక విద్యార్థులు వివిధ అంశాలపై అధ్యయనాలు చేస్తున్నారని, 122 పేటెంట్‌లకు గీతం పరిశోధకులు ధరఖాస్తు చేసారని, 22 పరిశోధనా కేంద్రాలు, 271 పరిశోధన ప్రాజెక్టులు నిర్వహణలో ఉన్నాయని తెలిపారు. కార్యక్రమంలో గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ డీన్ ప్రొఫెసర్ ఎమ్.బాలాకుమార్, స్కూల్ ఆఫ్ ఫార్మశీ డీన్ ప్రొఫెసర్ రామారావు, కేన్సర్ పై పరిశోధనలు జరుపుతున్న ప్రొఫెసర్ మళ్ళ రామారావు, డాక్టర్ జి.వి.శిరీష, డాక్టర్ వి.శాంతిలత, డాక్టర్ ఎ.కృష్ణచైతన్య, డాక్టర్ గ్రీష్మ, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ అనికేసేన్ తదితరులు పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమానికి రీసెర్చ్ అండ్ డవలప్‌మెంట్ విభాగం డిప్యూటీ డైరక్టర్ డాక్టర్ వి.గణపతి సంధాన కర్తగా వ్యవహరించారు.

అర్హులైన వారికి సంక్షేమ పథకాలు: మంత్రి అమర్నాథ్

విశాలాంధ్ర - కశింకోట: రాష్ట్రంలో అర్హత ఉన్న వారికి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. స్థానిక మండల కేంద్రంలో గడపగడపకి కార్యక్రమం గురువారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటికి లబ్దిదారులకు ప్రతి నెల పింఛను పంపిణీ చెస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్‌ది అన్నారు. పలు వీధుల్లో తిరిగి అర్హత పత్రం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైఎస్సార్ పార్టీ అధికార ప్రతినిధి మళ్ళ బుల్లి బాబు, మండల పరిషత్ అధ్యక్షురాలు కలగా లక్ష్మి, మండల ఉపాధ్యక్షులు పెంటకోట జ్యోతి, సర్పంచ్ మంత్రి జయరజనీ, ఎమ్ పి డి ఓ కొంకి అప్పారావు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

కాలువ నిర్మాణానికి శంకుస్థాపన

విశాలాంధ్ర - పాయకరావుపేట: పట్టణంలోని 13వ వార్డులో కాలువ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ లంకా సూర్య నారాయణ, వైసీపీ మండల అధ్యక్షుడు ధనిశెట్టి బాబూరావు, పట్టణ అధ్యక్షుడు దగ్గుపల్లి సాయిబాబా, గారా ప్రసాద్, జగతా శ్రీనివాస్, పెదపాటి మేఘ రంజన్, తాటిపాక లోవరాజు, ఎంఎస్ఎన్ మూర్తి, దాసరి శ్రీను, జగతా శ్రీను, కశింకోట సత్తిబాబు, సలికే సతీష్ తదితరులు పాల్గొన్నారు.

28న సీఎం జగన్మోహన్ రెడ్డి నర్సీపట్నం పర్యటన

విశాలాంధ్ర - నర్సీపట్నం: అనకాపల్లి పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో సుమారు 1000 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఈ నెల 28వ తేదీన శంకుస్థాపనలు చేయనున్నారు. నర్సీపట్నంలో నిర్మించనున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, మెడకల్ కాలేజీకి జగన్మోహన్రెడ్డి శంకుస్థాపన చేయనున్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నర్సీపట్నం పర్యటన ఏర్పాట్లను రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్, జిల్లా కలెక్టర్, ఎస్పీ తదితరులు గురువారం పరిశీలించారు. అనంతరం మంత్రి అమర్నాథ్ మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలోని సుమారు 8 వేల కోట్ల రూపాయలతో 16 పార్లమె ంటు నియోజకవర్గాలలో ఒక్కో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, మెడికల్ కాలేజ్ నిర్మించాలని ముఖ్యమంత్రి నిర్ణయించారని ఇందులో భాగంగా నర్సీపట్నంలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ మెడికల్ కాలేజీ నిర్మాణానికి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి 28వ శంకుస్థాపన చేస్తారని చెప్పారు. అలాగే 475 కోట్ల రూపాయలతో తాండవ ఇరిగేషన్ అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన చేస్తారని మంత్రి అమర్నాథ్ వివరించారు. మొత్తంమీద ముఖ్యమంత్రి ఈ పర్యటనలో వెయ్యి కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారని అమర్నాథ్ వెల్లడించారు. ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను తనతోపాటు ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్, ముఖ్యమంత్రి ప్రోగ్రాం కోఆర్డినేటర్ తలశిల రఘురాం, కలెక్టర్, ఎస్పీ తదితరులు పరిశీలించామని ముఖ్యమంత్రి సభా ప్రాగణం ఎక్కడ ఉండాలి.. అలాగే హెలిపాడ్ కి అవసరమైన స్థలాలను పరిశీలించామని ఆయన తెలియజేశారు.

చంద్రబాబుకు ఘన స్వాగతం

విశాలాంధ్ర - గోపాలపట్నం: ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమానికి హాజరయ్యేందుకు విజయనగరం జిల్లాలో గల రాజాం, బొబ్బిలి, గజపతినగరం, విజయనగరం నియోజవర్గాల్లో పర్యటించడానికి విశాఖ ఎయిర్ పోర్టుకు గురువారం సాయంత్రం చేరుకున్న తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు విశాఖ జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. విశాఖ జిల్లా అధ్యక్షులు పళ్ళ శ్రీనివాస్, పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు, తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు, మాజీ మంత్రులు అయ్యన్నపాత్రుడు, బండారు సత్యనారాయణమూర్తి, పార్టీ నాయకులు పాసర్ల ప్రసాద్, రామానాయుడు, పీలా శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

వివాహిత అదృశ్యం

విశాలాంధ్ర - పియం పాలెం: రాజీవ గృహ కల్ప కాలనీలో నివాసముంటున్న దువ్వానఆదిలక్ష్మి (27) భర్త రవి, ఈమె గతకొంత కాలంగా మతిస్థిమితం లేకుండా ఉందని, 2016లో ఒకసారి అదృశ్యమై తిరిగి 2019 లో మరలా కుటుంబ చెంతకు చేరిందని కుటుంబ సభ్యులు తెలియజేశారు. అయితే ఈనెల 16 తేదీన సుమారు 8 గంటల సమయంలో మరల వెళ్లిపోయినట్లు కుటుంబ సభ్యులు పోలీసులకు తెలియజేశారు. ఈమె ఆచూకీ తెలిసినచో ఆమె భర్త రవికి, పీఎం పాలెం పోలీస్ వారికి వివరాలు తెలియపరచగలరని కుటుంబ సభ్యులు కోరుతున్నారు. సంప్రదించ వలసిన నంబర్లకు 9704076453, 9642352869 తెలియపరచగలరని కోరుతున్నారు.

తైక్వాండో అండర్ 14 పోటీలు ప్రారంభం

విశాలాంధ్ర - పీయం పాలెం: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్, ఎస్‌జీఎఫ్ తైక్వాండో జిల్లా టీం సెలక్షన్స్ ఆధ్వర్యంలో పోటీలు మధురవాడ చంద్రపాలెం హై స్కూల్ సమీపంలోని వాంబే కాలనీ రోడ్డు ద్రోణం రాజు కళ్యాణ మండపంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. అండర్ 14 క్యాటగిరి విభాగంలో ఉమ్మడి విశాఖ జిల్లా కు సంబంధించి విశాఖ అనకాపల్లితో పాటు అల్లూరి సీతారామరాజు జిల్లాలకు చెందిన సుమారు 200 మంది వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు ఈ పోటీలలో తలపడ్డారు. చంద్రంపాలెం జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు రాజబాబు పోటీలను ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్ అమేచూర్ టైక్వాండో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బి ఆనందరావు, చంద్రపాలెం జిల్లా పరిషత్ హై స్కూల్ పిడి రాము పర్యవేక్షణలో జరిగిన ఈ పోటీలలో వైకాపా నాయకులు పిల్ల సూరిబాబు ,బంగారు ప్రకాష్ బిజెపి నాయకులు ప్రదీప్ కుమార్ బోయపాలెం హై స్కూల్ పిడి అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు. అక్షయపాత్ర మరియు విజయం స్కూల్ మధురవాడ క్రీడాకారులకు భోజన వసతి కల్పించారు.

మత్స్యావతారంలో పాండురంగడు

విశాలాంధ్ర - పాయకరావుపేట: రాధా, రుక్మిణి సమేత పాండురంగస్వామి ఆలయంలో నిర్వహిస్తున్న ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా దశావతారాల్లో గురు వారం స్వామివారిని మత్స్యావతారంలో అలంకరిం చారు. దధిమదనం, కృష్ణుడు, గోపికలు వేషదారణ, ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఈఓ నరిశే వెంకటాద్రి తెలిపారు.

గిరి విద్యార్థుల క్రీడా విన్యాసాలు అద్భుతం



విశాలాంధ్ర - చింతపల్లి: గిరి విజ్ఞాన సంబరాలలో గిరిజన విద్యార్థులు ప్రదర్శించిన క్రీడా (జిమ్నాస్టిక్స్) విన్యాసాలు అద్భుతమని చింతపల్లి జీకే విధి ఎంపీపీలు కోరాబు అనూష దేవి, బోయిన కుమారి, జడ్పిటిసి పోతురాజు బాలయ్య, సర్పంచ్ దురియా పుష్పలతలు అన్నారు. గురువారం చింతపల్లి గిరిజన సంక్షేమ కేంద్రీకృత ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సాగిన రామరాజు పడాల్ ఆధ్వర్యంలో నిర్వహించిన జోనల్ స్థాయి గిరి విజ్ఞాన సంబరాలలో కొయ్యూరు మండలానికి చెందిన వ్యాయామ సంచాలకుడు అంబటి నూకరాజు గిరిజన విద్యార్థులచే ప్రదర్శింపజేసిన క్రీడా (జిమ్నాస్టిక్) విన్యాసాలు అద్భుతమని, విద్యార్థులను విద్యారంగంలో తీర్చిదిద్దరమే గాక ఇటువంటి క్రీడారంగంలోనూ తీర్చిదిద్దడం అభినందనీయమని కొనియాడారు. శిక్షణ లేకనే అనేకమంది గిరిజన విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించ లేకపోతున్నారని ఉపాధ్యాయులు ప్రత్యేక చొరవ తీసుకొని విద్య తోపాటు విద్యార్థులలో దాగివున్న నైపుణ్యాన్ని గుర్తించి శిక్షణ ఇస్తే గిరి విద్యార్థులు అన్ని రంగాలలోనూ ఉత్తమ ప్రతిభ కనబరుస్తారని ఈ సందర్భంగా వారు అభిప్రాయం వ్యక్తం చేశారు.

పాఠశాలను సందర్శించిన జెడ్పీటీసీ

విశాలాంధ్ర - నాతవరం: నాతవరం హైస్కూల్‌ను గురవారం జడ్పీటీసీ కాపారపు అప్పలనర్స ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసి పిల్లలతో కలిసి భోజనం చేసి రుచి చూసారు. కొద్దిసేపు పిల్లలతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకం సరిగ్గా అమలు చేయాలని చూచించారు. అంతేకాకుండా ఉపాధ్యాయలతో మాట్లాడి పాఠశాలలో సమస్యల కోసం ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు శివ ప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా విద్యుత్ స్తంభాలు

విశాలాంధ్ర - హుకుంపేట: మండల కేంద్రాంతో పాటు మండలంలోని పలు గ్రామల్లో విద్యుత్ స్థంబాలు ప్రమాదకరంగా ఉన్నాయి. మండల కేంద్రంలోని సతకంపట్టు, తీగలవలస పంచాయితీ ఓలుబెడ్డా, పాములాయి, కొన్నెర్లోవా, గుర్రలతోట, వనసబంద గ్రామల్లో విద్యుత్ స్థంబాలు ప్రమాద స్థాయికి చేరుకున్నాయి. గ్రామాల్లో విద్యుత్ సౌకర్యం ఉన్నప్పటికి ఇనుప స్తంబాలు కావడంతో ఆ స్తంబాలు సుమారు 15 నుంచి 20 సంవత్సరాలకు పైబడి ఉండడంతో స్తంబాలు పూర్తిగా పుచ్చిపోయి రంధ్రాలు ఏర్పడ్డాయి. సంబంధిత అధికారులకు అనేక సార్లు విన్నవించినా కొద్దిరోజుల్లోనే నూతన స్తంబాలు ఏర్పాటు చేస్తామని హామీల వరకే పరిమితం అయిందని సమస్యలు తీర్చలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి తక్షణమే మరమ్మతులకు గురైన స్తంభాలను తొలగించి ఆ స్థానములో నూతన స్తంభాలు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

ముమ్మరంగా వరి కోతలు

విశాలాంధ్ర - మాకవరపాలెం: మండలంలో పలు ప్రాంతాల్లో వరి కోతలు ముమ్మరంగా జరుగుతున్నాయి. సంక్రాంతి పండుగకు ముందుగానే ధాన్యాన్ని ఇంటికి చేర్చేందుకు రైతులు కోత పనుల్లో నిమగ్నమవుతున్నారు. గత ఏడాది కంటే రెట్టింపు స్థాయిలో ఖరీఫ్ సాగు జరిగింది. ప్రస్తుతం మాక వరపాలెం, కొండలఅగ్రహారం, లచ్చన్నపాలెం, గిదు తూరు తదితర ప్రాంతాల్లో వరి కోతలు జరుగు తున్నాయి. దాంతో పల్లెల్లో సందడి వాతావరణం నెలకొంది. కూలీలకు చేతినిండా పని దొరికింది. వాతావరణం అనుకూలంగా ఉండగానే ధాన్యాన్ని ఇంటికి చేర్చేందుకు రైతులు సిద్ధమయ్యారు.

ఘనంగా గణిత దినోత్సవం

విశాలాంధ్ర - పెందుర్తి: జీవీఎంసీ 97 వ వార్డు, చిన్నముషిడివాడ డా. కె.కె.ఆర్ గౌతమ్ పాఠశాలలో శ్రీనివాస రామానుజన్ పుట్టినరోజు వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు రామానుజన్ జీవిత చరిత్రను చిత్రపటాల రూపములో ప్రదర్శించి అందర్నీ ఆకర్షించారు. విద్యార్థులకు మ్యాథ్స్, రంగోలి కాంపిటీషన్, క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలకు ప్రిన్సిపాల్ పి.ఈశ్వరరావు, వైస్ ప్రిన్సిపాల్ కె. చంద్రకళ, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు బహుమతులు అందజేసారు.

రూబిక్స్ క్యూబ్‌లతో రామానుజన్ చిత్రం

విశాలాంధ్ర - పాయకరావుపేట: గణిత దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక శ్రీప్రకాష్ విద్యానికేతన్‌లో గణిత శాస్త్ర మేధావి 135వ జయంతి సందర్భంగా ఆయన చిత్రాన్ని విద్యార్థులు రూబిక్స్ క్యూబ్‌లతో చిత్రీకరించారు. విద్యార్థులు పలు ప్రాజెక్టులు చేసి గణిత సంబంధ పోటీల్లో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాళ్లు ఎంవివిఎస్ మూర్తి, భానుమూర్తి, హెచ్ఎం అపర్ణ, సత్యవర్ధిని తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ బీమా తక్షణ సాయం అందజేత

విశాలాంధ్ర - పెదగంట్యాడ: కుటుంబంలో పెద్ద దిక్కు కోల్పోయిన వారికి వైఎస్సార్ బీమా కొంత ఆర్థిక భరోసానిస్తుందని 65వ వార్డు కార్పొరేటర్ బొడ్డు నరసింహ పాత్రుడు అన్నారు. గాజువాక బీసీ రోడ్డు, రాజీవ్ మార్గ్, సంజీవిగిరి కోలనీలో తాడి ధనలక్ష్మి అనే మహిళ ఇటీవల అనారోగ్యంతో మరణించింది. ఈ నేపథ్యంలో ఆ కుటుంబానికి వైఎస్సార్ బీమా రూ.లక్ష మంజూరు కాగా తక్షణ సాయంగా పదివేల రూపాయలను మృతురాలి తండ్రి అప్పలనాయుడుకి కార్పొరేటర్ నరసింహ పాత్రుడు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు మద్దాల అప్పారావు, నాగిశెట్టి శ్రీనివాస్, ఇరోతి గణేష్, సచివాలయ వెల్ఫేర్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ ఎంవీవీని కలిసిన హెచ్ఎస్ఎల్ గుర్తింపు యూనియన్ నాయకులు

విశాలాంధ్ర - మల్కాపురం: హిందుస్తాన్ షిప్ యార్డ్ గుర్తింపు యూనియన్ నాయకులు ఢిల్లీలో గురువారం విశాఖ ఎంపీ ఎంవివి సత్యనారాయణను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఎల్ అండ్ ఎమ్ సీరీస్ కార్మికులను పర్మినెంట్ చేయాలని చర్చలు జరిపారు. తమ సమస్య పరిష్కారం చేసే విధంగా అతనితో చర్చలు జరిపే విధంగా అపాయింట్మెంట్ ఇప్పించవలసిందిగా యూనియన్ ప్రతినిధులు కోరారు.

జనవరి 9 నుంచి ముంబైలో అతిపెద్ద బీ2బీ ఫ్యాబ్రిక్ ఫెయిర్

విశాలాంధ్ర/విశాఖపట్నం: 143 సంవత్సరాల చరిత్ర గల ముంబై టెక్స్‌టైల్ మర్చంట్స్ మహాజన్ (ఎంటీఎంఎం) 2023 జనవరి 9, 10 తేదీలలో ముంబయిలోని అంధేరిలోని సహార విమానాశ్రయం హెూటల్ జేడబ్ల్యు మారియట్ లాన్‌లో ఏసీ జర్మన్ హ్యాంగర్‌లో 200కి పైగా స్టాల్స్‌తో ఎంటీఎంఎం ఫ్యాబ్రిక్ ఫెయిర్-2ను నిర్వహిస్తుంది. ఇది ముంబయిలో నిర్వహిస్తున్న 4వ అతిపెద్ద బీ2బీ ఫాబ్రిక్ ఫెయిర్. ముంబయి విమానాశ్రయానికి దగ్గరలో ఉన్న హెూటల్ సహార స్టార్‌లో 2022 జూన్ 29, 30 తేదీలలో మహాజన్ నిర్వహణలో ఎంటీఎంఎం ఫ్యాబ్రిక్ ఫెయిర్ గొప్ప విజయం తరువాత, మహాజన్ ప్రతి సంవత్సరం ఈ విధమైన బీ2బీ ఫెయిర్‌ను నిర్వహించాలని అనుకుంటున్నారు. ముంబై టెక్స్ టైల్ మర్చంట్స్ మహాజన్ ముఖ్యంగా ముల్జీజేతా క్లాత్ మార్కెట్, ఇంకా బయటి ట్రేడర్స్‌తో ఉంటుంది. 153 ఏళ్ల నాటి ఎంజే మార్కెట్‌ను, ఇంక ముంబయి టెక్స్ టైల్ మర్చంట్స్ మహాజన్ వారి 143 ఏళ్ల క్లాత్ మార్కెట్‌ను ఆసియాలోనే ఎంతో కాలంగా ఉన్న క్లాత్ మార్కెట్‌గా పరిగణిస్తారు.

జంపపాలెం మాజీ సర్పంచ్ మృతి



విశాలాంధ్ర-యలమంచిలి: మండలంలో జంప పాలెం గ్రామ మాజీ సర్పంచ్ శిలపరశెట్టి చంద్ర రావు (85) గురువారం మృతి చెందారు. ఈయన 1970 వ సంవత్సరం నుంచి 1990 వరకు 20 సం వత్సరాలు పాటు సర్పంచ్‌గా గ్రామానికి సేవలందించారు. ఈయన మృతిపై గ్రామస్తులు, పలువురు రాజకీయ నాయకులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

మెరిట్ విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు

విశాలాంధ్ర - కూర్మన్నపాలెం: విశాఖ స్టీల్‌ప్లాంట్ త్రిఫ్ట్ సొసైటీ విద్యా ప్రోత్సాహక కొరకు దరఖాస్తులకు ఆహ్వానిస్తున్నట్టు సొసైటీ ఉపాధ్యక్షులు కె.ఆనంద్ కుమార్, కార్యదర్శి డి.శ్రీరామ చంద్ర మూర్తి తెలిపారు. స్టీల్ ప్లాంట్ , త్రిఫ్ట్ సొసైటీ 2021-2022 విద్యా సంవత్సరంలో అత్యధిక మార్కులు / ర్యాంకులు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందించేందుకు నిర్ణయించినట్టు తెలిపారు. 2021-2022 విద్యా సంవత్సరం నుండి ఓబీసీ కేటగిరీలో కూడా విద్యా ప్రోత్సాహక బహుమతులు అందజే యాలని పాలక వర్గం నిర్ణయించిందని అన్నారు. పదవ తరగతి, ఇంటర్ విద్యార్థులకు స్టేట్ సెంట్రల్ సిలబస్‌లకు వేర్వేరు కేటగిరీ లుగా పరిగణించి బహుమతులు అందజేయడం జరుగు తుందని తెలిపారు. మార్కులు/ర్యాంకులు సాధించిన విద్యార్థినీ, విద్యార్థుల తల్లిదండ్రులు ఈ నెల 31లోపు నిర్దేశించిన దరఖాస్తులను సొసైటీ కార్యాలయంకి అందించాలని చెప్పారు. సొసైటీ సభ్యుల యొక్క దివ్యాంగులైన పిల్లలకు ఆర్థిక సహాయానికి కూడా దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. ఈ సమావేశంలో డైరెక్టర్ లు కె.శ్రీని వాస్, ఎం.వి.రమణ, భూక్యా లాలూ, సొసైటీ సీనియర్ మేనేజర్ దామోదర్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

కనకమహాలక్ష్మికి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - యలమంచిలి రూరల్: మార్గశిర మాసోత్సవాలలో భాగంగా చివరి గురువారం నాడు పట్టణ ధర్మవరం వీధిలో గల కనకమహాలక్ష్మీ అమ్మవారి ఆలయానికి అమ్మవారి దర్శనం కోసం భక్తులు పోటెత్తారు. ఈ సందర్భంగా యలమంచిలి పరిసర ప్రాంతాల నుంచి మహిళలు గురువారం తెల్లవారుజామున నుంచే అధిక సంఖ్యలో తరలి వచ్చి అమ్మవారి ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొని పసుపు, కుంకుమ, రవిక,చీరలు సమర్పించి అమ్మవారి ఆశీస్సులు, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. పలువురు భక్తులు అమ్మవారికి తలనీలాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. కమిటీ సభ్యులు కొఠారు సాంబ, కొఠారు కొండబాబు రాము భక్తులు పాల్గొన్నారు.

ఘనంగా సెయింట్ మేరీస్ 37వ వార్షికోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-యలమంచిలి: పట్టణంలో సెయింట్ మేరీస్ పాఠశాల 37వ వార్షికోత్సవ వేడుకలు గురువారం నాడు ప్రెసిడెంట్,ప్రొవిజినల్ సూపర్ వైజర్ మోలీ ఎమ్ ఆంటోనీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వార్షికోత్సవ వేడుకల్లో యలమంచిలి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ షేక్ గఫూర్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. వి.చంద్రశేఖర్‌లు పాల్గొని పలు పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు, పరీక్షలలో మెరిట్ సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ వేడుకల్లో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ముఖ్య అతిథులను, విద్యార్థుల తల్లిదండ్రులను ఎంతగానో అలరించాయి. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా పాల్గొన్న వారు మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థులలో దాగున్న సృజనాత్మకతను వెలికితీసేందుకు దోహద పడతాయని పేర్కొన్నారు. ఈ వార్షికోత్సవ కార్యక్రమంలో రెవరెండంలు లుకోజ్ కాలకట్, ప్రేమ కుమార్, సీనియర్ ఉపాధ్యాయులు మంచిరాజు రామకృష్ణ, అడ్మినిస్ట్రేషన్ సిబ్బంది రాముతో పాటుగా పాఠశాల ఉపాధ్యాయని, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

డిజిటల్ బిల్లింగ్ మిషన్ పంపిణీ



విశాలాంధ్ర - పాడేరు: మండలంలోని వంజంగి మేఘల కొండలను సందర్శించే పర్యటకులు ప్రవేశ బిల్లులు చెల్లించడానికి అనువుగా డిజిటల్ బిల్లింగ్ మిషన్‌ను ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి రోణంకి గోపాలకృష్ణ నిర్వాహ కులకు అందజేశారు. గురువారం వంజంగి కొండ టోల్ గేటు ను ఆయన సందర్శించారు. అదనంగా మరో రెండు బిల్లింగ్ యంత్రాలను సరఫరా చేయాలని నిర్వాహకులు కోరగా స్పందించారు. వంజంగి కొండకు నెట్ సదుపాయం కల్పించాలని ఎంపీడీను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సాయి నవీన్, ఎస్సై లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

బిఎఫ్-7 వేరియంట్‌పై ఆందోళన

విశాలాంధ్ర - గాజువాక సిటీ: దేశంలో కరోనా వేరియంట్ బిఎఫ్-7 ప్రవేశించిన నేపథ్యంలో అందరికి కలిగే సందేహం ఈ కొత్త వేరియంట్ అంటే ఏమిటి ? కొత్త వేరియంట్ లక్షణాలేమిటి ? ఈ వేరియంట్‌తో మర ణాలు సంభవిస్తాయా అనే అనేక సందేహాలు మొదల వుతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా పెరుగుదలను కేంద్ర ప్రభుత్వం గమనించి అప్రమత్తం చేస్తున్న లోపే గుజరాత్ లోని వదోదరలో ఓ ఎన్నారై మహిళతో పాటు మరొ కరికి, ఒడిస్సాలో మరొకరికి ఈ వేరియంట్‌ను గుర్తించి నట్లు వైద్య శాఖ వర్గాలు తెలిపాయి. దీంతో అన్ని ఎయిర్ పోర్టులను కేంద్రం అప్రమత్తం చేసింది. కోవిడ్ టెస్టులు చేయడంతో పాటు జీనోమ్ సీక్వెన్సింగ్ ల్యాబ్‌కు పం పాలని ఆదేశించింది. అటు రాష్ట్ర ప్రభుత్వాలు అప్రమ త్తంగా ఉండాలని హెచ్చరించింది. రద్దీ ప్రదేశాల్లో మా స్కులు ధరించాలని కోవిడ్‌పై జరిగిన సమీక్ష అనంతరం కేంద్ర వైద్యారోగ్య శాఖ మంత్రి మన్ సుఖ్ మాండవీయ సూచించడం ఈ అనుమానాలను నిజం చేస్తుంది.

ఈ వేరియంట్ లక్షణాలేమిటి ?

ఒమిక్రాన్ ఇతర వేరియంట్ల లక్షణాల తరహాలోనే బిఎఫ్-7 సోకిన వారిలో జ్వరం, దగ్గు, గొంతునొప్పి, వాంతులు, డయేరియా, ఛాతీలో నొప్పి, వణుకు, వాసన గుర్తించలేకపోవడం, ఒళ్ళు నొప్పులు తదితర లక్షణాలు ఉంటాయి. వైరస్ సోకినా ప్రతి ఒక్కరికీ ఈ లక్షణాలన్నీ ఉంటాయని చెప్పలేము, కొందరిలో కొన్ని లక్షణాలు ఉండకపోవచ్చని అంతర్జాతీయ నిపుణులు చెపుతున్నారు.

ఈ వేరియంట్ తీవ్రత ఎంత ?

ఒమిక్రాన్ వేరియంట్ లోని మిగతా సబ్ వేరియంట్లతో పోలిస్తే ఇది కొంత ప్రమాదకరమైనదని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ బిఎఫ్-7 కు మానవ రోగ నిరోధక వ్యవస్థను ప్రతిఘటించగల సామర్థ్యం ఎక్కువ , అంతే కాక ఇది శరీరంలో వ్యాప్తి చెందేందుకు మిగతా వేరియంట్లతో పోలిస్తే తక్కువ సమయం తీసుకుంటుండం, ఒకరి నుంచి మరొకరికి వేగంగా వ్యాప్తి వ్యాప్తి చెందుతుండటం అంతే కాక ఈ వేరియంట్ ప్రత్యుత్పత్తి కారకం 10-18.6 గా ఉంది, అంటే ఈ వేరియంట్ సోకినా ఓ వ్యక్తి ద్వారా 18 మందికి వ్యాప్తి చెందగలగడం ఆందోళనకర అంశం.

వ్యాక్సిన్ వేసుకున్న వారికి ఈ వేరియంట్ సోకుతుందా ?

ఈ వైరస్ మానవ రోగ నిరోధక శక్తిని ప్రతిఘటించి ఎదుగుతుందని, వ్యాక్సిన్లతో వచ్చే రోగ నిరోధక శక్తిని కుడా అధిగమించి వ్యాప్తి చెందుతుందని, గతంలో కారోనా వచ్చిన వారికి కూడా ఈ వేరియంట్ సోకే అవకాశం ఉందని అయితే కోవిడ్ మనందరికీ నేర్పించిన జాగ్రత్తలన్నింటినీ తిరిగి పాటించడం ద్వారా కొత్త వేరియంట్ ముప్పు తప్పించుకునే అవకాశముందని వైద్య నిపుణులు చెపుతున్నారు.

విశాలాంధ్ర
→ విశాఖపట్నం
→ అనకాపల్లి
→ అల్లూరి సీతారామరాజు

ఐక్య ఉద్యమాలతో కార్మిక హక్కులను కాపాడుకుందాం

సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు సీహెచ్.నర్సింగరావు పిలుపు

విశాలాంధ్ర - వన్ టౌన్ : కేంద్ర బీజేపీ, రాష్ట్ర వైసీపీ ప్రభుత్వాలు కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలు అవలంభిస్తున్నాయి. కార్మిక హక్కులను కాలరాస్తూ ప్రభుత్వ రంగాన్ని నాశనం చేయడానికి పూను కుంటున్నాయి. ఈ నేపధ్యంలో కార్మిక హక్కులను, ప్రభుత్వరంగాన్ని రక్షించు కునేందుకు ఐక్య ఉద్యమాలకు కార్మికవర్గం సిద్ధం కావాలని సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ నర్సింగరావు పిలుపునిచ్చారు. సిఐటియు విశాఖపట్నం జిల్లా 12వ మహాసభలు గురువారం అల్లూరు సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో ప్రారంభ మయ్యాయి. మహాసభల ప్రారంభ సూచికగా సిఐటియు సీనియర్ నాయకులు వి.యస్.పద్మనాభరాజు జెండావిష్కరణ చేసారు. సిహెచ్ నర్సింగరావు మహసభను ప్రారంభించి మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రభుత్వరంగ సంస్థలను కారుచౌకగా ప్రైవేట్, కార్పొరేట్ వ్యక్తులకు ధారదత్తం చేస్తుందన్నారు. ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సిఐటియు ఛాంపియన్‌గా అన్ని కార్మిక సంఘాలను కలుపుకొని ఐక్యపోరాటాలు నిర్వహిస్తోందన్నారు. ఆ రకంగా విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్ ఉద్యమం నేటికీ 680 రోజులుకు చేరిందని గుర్తుచేసారు. స్టీల్ ప్లాంట్‌ను బలహీనపర్చేందుకు ఉత్పత్తిని తగ్గించడం, కొన్ని డిపార్టుమెంట్లును మూసి వేయడానికి కేంద్రం సిద్ధపడిరదన్నారు. అలాగే మోడీ ప్రభుత్వం ప్లాంట్‌ను అమ్మేయ దానికి రకరకాలు కమిటీలు వేసినా కార్మిక వర్గం ఐక్యంగా తిప్పికొడుతు న్నార న్నారు. నేడు ఆర్థిక వ్యవస్థలో పట్టు కొమ్మలుగా ఉన్న ప్రభుత్వరంగ సంస్థలను కాపాడు కోవాల్సిన అవసరం, ఆవశ్యకత నేడు ఉందన్నారు. కోవిడ్‌ను ఎదుర్కోవడంలో మోడీ ప్రభుత్వం విఫలమైంది. కోవిడ్ లాక్‌డౌన్ సమయంలో కార్మిక చట్టాలను, రైతు చట్టాలను యజమానులకు అను కూలంగా మార్చి తన దేశభక్తిని చాటు కుందన్నారు. మరోవైపు ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పోరాడు తున్న ప్రజలను పక్కదారి పట్టించేవిధంగా మతోన్మాద చర్యలు అమలు చేసిందన్నారు. లక్షలాది చిన్న, మద్యతరహా పరిశ్రమలు మూసివేయడంతో కోట్లాదిమంది ఉద్యోగాలు పోయాయి. ఇటీవల అన్ని రంగాల్లో ఉద్యోగాలను తొలగిస్తున్నారు. పరిశ్రమల్లో, సంస్థల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయకుండా నిరుద్యోగాన్ని మరింత పెంచి పోషిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో బిజెపి తీసుకొచ్చిన కార్మికలేబర్ కోడ్స్‌ను అమలు చేసేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తుంది. రాష్ట్రంలో కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ కార్మికులకు, అసంఘటితరంగ కార్మికులకు ఉద్యోగభద్రత లేకుండా చేస్తోందని ఆందోళన వ్యక్తం చేసారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై పోరాటాలే సరైన మార్గం. ఆ దిశగా మహాసభలు చర్చించి విజయవంతం కావాలని ఆశించారు. ఈ మహాసభకు అధ్యక్షవర్గంగా వి.మణి, ఆర్.లక్ష్మణమూర్తి, వై.రాజు, వి.వెంకటరెడ్డి వ్యవహరించారు. రాష్ట్ర కార్యదర్శి ఎం.జగ్గు నాయుడు పరిశీలకులుగా పాల్గొన్నారు. ప్రధాన కార్యదర్శి ఆర్.కె.ఎస్.వి.కుమార్ ఈ మూడేళ్ళ కాలంలో నిర్వహించిన పోరాటాలు ఉద్యమాలు, వాటి అనుభవాలు, భవిష్యత్ కర్తవ్యాలను ప్రవేశపెట్టారు. ఈ మహాసభకు ఆఫీస్‌బేరర్స్ స్టీరింగ్ కమిటీ వ్యవహరించింది. 360 మంది ప్రతినిధులు పాల్గొన్నారు.

ఐటీడీఏ పీవో రోణంకి గోపాలకృష్ణను సాగనంపాల్సిందే

4వ రోజు దీక్షలో అర్ధనగ్న ప్రదర్శన చేస్తున్న ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు

విశాలాంధ్ర - పాడేరు : పాడేరు ఐటీడీఏ వద్ద నిరాహార దీక్షలు నాలుగు రోజుకు చేరుకుంది. గిరిజన వ్యతిరేకైనా, పాడేరు ఐటీడీఏ పిఓ రోణంకి గోపాలకృష్ణ ను తక్షణమే సరెండర్ చేయాలని, పాడేరు ఐటీడీఏ వద్ద నిరాహార దీక్షలు నాలుగో రోజుకు వినూత్న పద్ధతిలో అర్ధ నగ్నంగా నిరాహార దీక్షలు చేయడం జరిగింది. ప్రజా సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ కూడ రాధాకృష్ణ, కో కన్వీనర్ కిల్లో ప్రభుదాసు మాట్లాడుతూ: ప్రభుత్వం తక్షణమే స్పందించి, గిరిజన వ్యతిరేకైనా పాడేరు ఐటీడీఏ పీవోను సరెండర్ చేయాలని, పీవో నిర్లక్ష్యం వల్లనే గిరిజన విద్యార్థులు వరస మరణాలు జరుగుతున్నాయని, గిరిజన ఉద్యోగులు, గిరిజన ప్రజా ప్రతినిధులు అంటే గిరిజనులు అంటే, పీవో చులకనగా చూస్తున్నారని, గిరిజనులకు, గిరిజన ప్రజా ప్రతి నిధులకు, కించపరిచే వ్యాఖ్యలు మాట్లాడు తున్నారని, ఇలాంటి పాడేరు ఐటీడీఏ పీవో ను ప్రభుత్వం స్పందించి, తక్షణమే సరెండర్ చేయాలని కోరారు. పెదబయలు తహసీల్దార్ ఆత్మహత్యపై రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర విచారణకు ఆదేశించాలని, అమాయక ఉద్యోగాలను సస్పెండ్ చేయడం తగదని, వాళ్ళ సస్పెన్షన్ను వెనక్కు తీసుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించాలని లేనిపక్షంలో ఉద్యమం మరింత ఉధృతం చేస్తామని, ఈ దీక్ష శిబిరం నుండే హెచ్చరించడం జరిగింది. సైన్స్ ఫెయిర్ పేరుతో విద్యార్థులకు ప్రైవేట్ వాహనాలలో గూడ్స్ వెహికల్ లలో తరలించి ఇబ్బందులకు గురి చేస్తున్నారనిప్రభుత్వ వాహనాలు ఆర్టీసీ బస్సులను వినియోగించాలని డిమాండ్ చేశారు.ప్రమాదాలు జరిగిన దీనికి పూర్తి బాధ్యత అధికారులే వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల ఐక్యవేదిక కోకన్వీనర్లు మువ్వాళ లక్ష్మణరావు, బత్తిరి నరేష్, కదేలి చంటిబాబు, చిన్నారావ్ కంబిడి లత కుమారి, మాణిక్యం, రావణ్ తదితరులు పాల్గొన్నారు.

సెయింట్ జాన్స్ స్కూల్‌లో సెమీ క్రిస్టమస్ వేడుకల

విశాలాంధ్ర - కశింకోట : స్థానిక సెయింట్ జాన్స్ స్కూల్లో గురువారం సెమీ క్రిస్టమస్ మరియు గణిత దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు సులభ పద్ధతిలో గణిత అభ్యసన అంశంపై ప్రదర్శించిన వినూత్న పద్ధతులు, మెళకువలు అందరిని అబ్బుర పరిచాయి. సెమి క్రిస్టమస్ వేడుకలలో భాగంగా విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. ఈ సందర్భంగా స్కూల్ డైరెక్టర్ బత్తుల నోబుల్ కుమార్ మాట్లాడుతూ అన్ని మతాల సారం ఒకటేనని తోటివారిపట్ల దయ, సహృదయం మరియు సేవా భావాలను కలిగి ఉండాలని విద్యార్థులకు సూచించారు. స్కూల్ కరెస్పాండెంట్ బత్తుల అనురాధ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా జోనల్ స్థాయి గిరి విజ్ఞాన సంబరాలు

విశాలాంధ్ర - చింతపల్లి : చింతపల్లి గిరిజన సంక్షేమ కేంద్రీకృత ఆశ్రమ ఉన్నత పాఠశాల ఆవరణంలో జోనల్ స్థాయి గిరి విజ్ఞాన సంబరాలు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సాగిన రామరాజు పడాల్ ఆధ్వర్యంలో స్థానిక ప్రజాప్రతినిధులు చింతపల్లి, జీకే వీధి ఎంపీపీ లు కోరాబు అనూష దేవి, బోయిన కుమారి, జడ్పిటిసి పోతురాజు బాలయ్య, స్థానిక సర్పంచ్ దురియా పుష్పలతలు జ్యోతి ప్రజ్వలన చేసి గురువారం లాంఛనంగా ప్రారంభించారు. చింతపల్లి, జీకే వీధి, కొయ్యూరు మండలాలకు చెందిన అన్ని పాఠశాలల నుంచి తరలివచ్చిన విద్యార్థిని, విద్యార్థులతో నిర్వహించిన జోనల్ స్థాయి క్రీడా పోటీలు ఘనంగా నిర్వహించారు. అదే క్రమంలో కొయ్యూరు మండలానికి చెందిన రెజ్లింగ్ వ్యాయామ సంచాలకుడు అంబటి నూకరాజు మాస్టార్ చే రెజ్లింగ్ లో శిక్షణ పొందిన విద్యార్థులు ప్రదర్శించిన రెజ్లింగ్, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఆ విద్యార్థుల ప్రదర్శనను మెచ్చుకున్న జడ్పిటిసి సభ్యుడు పోతురాజు బాలయ్య చిరు ఆర్థిక చేయూతనందించి వారిని ప్రోత్సహించారు. అనంతరం వారు మాట్లాడుతూ గిరిజన విద్యార్థులను విద్యలోనే గాక క్రీడారంగంలోనూ ఉన్నత స్థాయికి తీసుకువెళ్లే ఉత్తమ ఉపాధ్యాయులు మన్యంలో ఎంతోమంది ఉన్నారని, విద్యార్థులలో ఉన్న నైపుణ్యాన్ని గుర్తించి వారిని ఆయా రంగాలలో ఉత్తమ విద్యార్థులుగా మరింతగా తీర్చిదిద్దవలసిన అవసరం ఉపాధ్యాయులపై ఉందన్నారు. విద్య కొరకు వైకాపా ప్రభుత్వం అన్ని విధాల కృషి చేస్తుందని ఇందులో భాగంగానే నాడు నేడు ద్వారా విద్యాలయాలను సుందరంగా తీర్చిదిద్ది సకల సౌకర్యాలు కల్పించడంతోపాటు విద్యాలయాల వద్ద ఆహ్లాదకరమైన వాతావరణంలో కల్పించిందని, ఇటువంటి సదవకాశాలను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరుకునేలా విద్యార్థి దశ నుంచే ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని వారు సూచించారు.

మొక్కలు పంపిణీ

విశాలాంధ్ర - యస్.రాయవరం : మండలంలో అడ్డురోడ్డులో జెడి కలెక్షన్స్ యజమాని గులాబి మొక్కలు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. తమ బట్టలు దుకాణంలో కొనుగోళ్లు చేసిన వారికి ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ మొక్కలు పంపిణీ కార్యక్రమం ను నక్కపల్లి సిఐ వి.నారాయణ రావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో యజమాని జగదీష్, స్థానిక నాయకులు వంగలపూడి గోవిందు, గుర్రం సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

దార్లపూడి హైస్కూల్‌లో గణిత మేళా

విశాలాంధ్ర - యస్.రాయవరం : మండలంలోని దార్లపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణిత మేళా నిర్వహించారు. గురువారం జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా పాఠశాలలో పలువురు విద్యార్థులు గణిత నమూనా ప్రదర్శన చేశారు. ఈ ప్రదర్శనలో మీ మనసు మాకు తెలుసు అనే గణితం, రామ నుజన్ మేగసీ అందరిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు పి.శాంతి ప్రసూన, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

26న మండల సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర - హుకుంపేట : మండల పరిషత్ సమావేశ మందిరంలో ఈ నెల 26వ తేదీన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో వి.వెంకటరమణ తెలిపారు. ఎంపీపీ రాజుబాబు అధ్యక్షతన జరగనున్న ఈ సమా వేశానికి మండలంలోని 30 ప్రభుత్వ శాఖల్లో చేస్తున్న అధికారులు, అన్ని పంచాయతీల సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిధులు పూర్తి వివరాలతో ఆ రోజు తప్పనిసరిగా హాజరుకావాలని ఆయన కోరారు. హాజరు కాలేని వారిపై కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్తామని ఆయన తెలిపారు.

ఉక్కు ఉద్యమం మరింత ఉధృతం

విశాలాంధ్ర - కూర్మన్న పాలెం : అన్ని ప్రాంతాల్లో ప్రజాచైతన్య యాత్రలు ఇంటక్ జాతీయ కార్యదర్శి మంత్రి రాజశేఖర్ విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ వ్యతిరేఖ ఉద్యమాన్ని మరింత ఉద్రితం చేస్తా మని ఇంటక్ జాతీయ కార్యదర్శి మంత్రి రాజశేఖర్ అన్నారు. యూనియన్ కార్యా లయంలో గురువారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్లాంట్ల ప్రైవేటీకరణ ప్రయత్నాలను కేంద్ర ప్రభుత్వం సాగుతుందని, దీనిని అడ్డుకోవాల్సి న అవసరం ఉందన్నారు. రాజకీయ పార్టీలు ముందుకొచ్చి ఉద్యమంలో పాల్గొని ప్లాంట్ ప్రైవేటీకరణ కాకుండా చేయాలని, లేదంటే చరిత్రహీనులుగా మారుతామని తెలిపారు.. స్టీల్ ప్లాంట్ అప్పులు తప్పా నష్టాలు లేవన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థకు ప్రభుత్వ రంగ సంస్థలు కీలకమన్నారు. సొంత గనులు లేకపోయిన ప్లాంట్ అన్ని రంగాల్లో ముందుకు సాగుతుందన్నారు. ఉద్యోగుల సమస్యలు, ప్లాంట్ సమస్యలను ఢిల్లీలో ఉక్కుశాఖ మంత్రి, కార్యదర్శికి విన్న వించామన్నారు. అధ్యక్షుడు నీరుకొండ రామచంద్రరావు మాట్లాడుతూ కార్మిక సమస్యలను, వేతన సవరణ చేసే విషయంలో ప్రస్తుత గుర్తింపు సంఘం ఏఐటీయూసీ, గత గుర్తింపు సంఘం సీఐటీయూ పూర్తిగా విఫలమయ్యాయన్నారు. ప్రజాచైతన్య యాత్రలో ప్రతి ఒక్కరు పాల్గొనాలన్నారు. కార్యక్రమంలో నాయకులు కారు రమణ, బీఎన్.రాజు, కొవిరి అవతారం, గొందేశి ప్రభాకర్రెడ్డి, ఎల్వీ.రమణయ్య, పోతారెడ్డి, మంత్రి గోపినారాయణ, వెంకటరాజు, రాథోడ్, గంగవరం గోపి పాల్గొన్నారు.

వరిపంట పరిశీలన

విశాలాంధ్ర - కశింకోట : కశింకోట గ్రామంలోని వరి పంట దిగుబడులను వ్యవసాయ అధికారి ఎం. స్వప్న గురువారం పరిశీలించారు. మొల్లేటి శ్రీనివాసరావు రైతు పొలంలో ఐదు మీటర్లు వరిపంట 11.280 కేజీల దిగుబడి వచ్చిందని తెలిపారు. సుమారుగా ఎకరాకు దిగుబడి 1827.36 కేజీల దిగుబడి వచ్చిందని తెలిపారు. మండలంలోనీ ఖరీఫ్ సీజన్ లో దిగుబడి ఆశాజనకంగా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వి ఎ ఎ- డిరేవతి, ఇన్సూరెన్స్ పర్సన్ నూక అప్పారావు, వ్యవసాయ విస్తరణాధి కారులు పి.ప్రవీణ, ఎ.నూకశ్రీను పాల్గొన్నారు.

కోమాలో తేనెటీగల బాధితురాలు డలిమ్మ

విశాలాంధ్ర - దుంబ్రిగూడ : ఇక్కడి మండలంలోని పోతంగి పంచాయతీ వనసపొట్టు గ్రామానికి చెందిన కే. డాలిమ్మ దేనికి గల దాడికి గురైంది. అయితే తేనెటీగ దాడి తీవ్రతరంగా ఉండటంతో అరకులోయ ఏరియా ఆసుపత్రికి స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది తరలించారు. తేనెటీగల దాడికి డాలిమ అనే గిరి మహిళ కోమాలో ఉన్నట్లు వారి కుటుంబకులు తెలిపారు. ఉన్నత స్థాయి అధికారులు స్పందించి తేనెటీగలకు దాడికి గురై కోమాలో ఉన్న గిరి మహిళను కాపాడాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

బడుగు బలహీన వర్గాల అభివృద్ధే ధ్యేయం : ఎమ్మెల్యే కన్నబాబురాజు

విశాలాంధ్ర - మునగపాక : బడుగు బలహీన వర్గాల అభివృద్ధే ధ్యేయంగా జగన్ ప్రభుత్వం పని చేస్తుందని యలమంచిలి నియోజకవర్గ శాసనసభ్యులు కన్నబాబురాజు అన్నారు. మండలంలోని నాగవరం గ్రామ పంచాయతీలో గడపగడపకు మన ప్రభుత్వంలో భాగంగా ఎమ్మెల్యే కన్నబాబు రాజు, డీసీసీబీ మాజీ చైర్మన్ సుకుమార్ వర్మ ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ పథకాలు అమలుపై ఆరా తీశారు. ప్రజలకు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మళ్ల జయలక్ష్మి, జడ్పిటిసి పెంటకోట స్వామి సత్యనారాయణ, మండల వైసీపీ అధ్యక్షులు ఆర్డర్ గణపతి అచ్చియ్య నాయుడు, యలమంచిలి మార్కెట్ కమిటీ చైర్మన్ పిల్లి అప్పారావు,ఎంపీటీసీలు మరిసా రమణ,కర్రీ నాని బాబు, పాలువని శ్రీనివాసరావు, సూరిశెట్టి రాము, బొడ్డేడ బుజ్జి, మళ్ళ కాశీ సురేష్, సర్పంచులు కాండ్రేగుల నూకరాజు, కిల్లాడి దేవుళ్ళు చదరం నాయుడు, సింగర్ రాజు మండల యువజన విభాగం అధ్యక్షుడు మొల్లేటి వినోద్, బొడ్డేడ లిల్లీ, నేమాల పూర్ణచంద్ర, బొద్దపు శ్రీరామమూర్తి, తిమ్మరాజుపేట వైస్ ప్రెసిడెంట్ కాండ్రేగుల జగన్, అన్ని శాఖల అధికారులు, గ్రామ వాలంటరీలు, వైసిపి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పంచాయతి ఇంఛార్జ్ కార్యదర్శిగా లావణ్య

విశాలాంధ్ర - అనంతగిరి : టోకూరు పంచాయతీ ఇన్ చార్జ్ కార్యదర్శిగా లావణ్య గురువారం బాధ్యతలు స్వీకరణ టోకూరు పంచాయతీ కార్యదర్శిగా లావణ్య సర్పంచ్ కిల్లో మోస్య ఆదోర్యంలో బాధ్యత స్వీకరించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది వాలంటీర్లు అందరూ కలిసి టోకూరు గ్రామ పంచాయతీ అభివృద్ధికి పని చెయలని ప్రజలకు అందుబాటులో ఉండాలని కోరారు. సర్పంచ్ కిల్లో మోస్య మాజీ సర్పంచ్ సారా దొన్ను మాట్లాడుతూ ఇది వరకు పని చేసిన కార్యదర్శి లక్ష్మి లాగా మీరు కూడా టోకూరు పంచాయతీ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు ముందుగా పూల బొక్కే ఇచ్చి స్వాగతం పలికారు ఈకార్యక్రమంలో సిపిఎం నాయకులు గెమ్మెల దేవన్న సచివాలయ సిబ్బంది త్రినాథ్ ప్రవిన్ జగన్ సునీత. వార్డు సభ్యులు లక్ష్మణరావు చిన్నప్ప రాముర్తి వాలంటీర్లు నేచర్ ప్రతినిధి రాంబాబు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

ఘనంగా గణిత దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - పద్మనాభం : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అనంతవరం గణిత దినోత్సవ వేడుకల లో పాల్గొన్న మండల పరిషత్ అధ్యక్షులు కంటుబోతు రాంబాబు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎంవి కృష్ణకుమార్ గణిత ఉపాధ్యాయులు రామకృష్ణ దీనలత మరియు ఇతర ఉపాధ్యా యులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో 30 గణిత ప్రాజెక్టులు ప్రదర్శించడం జరిగినది విద్యార్థులు అందరూ ఎంతో ఉత్సాహంతో స్పీడ్ మాథ్స్ గణితం చేయడంలో కొత్త కొత్త పద్ధతులు నేర్చుకుని ఉత్సాహంగా పాల్గొన్నారు

ఎస్‌జీఎస్ తైక్వాండో జిల్లా టీమ్ ఎంపిక

విశాలాంధ్ర - మధురవాడ : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జీఎఫ్) తైక్వాండో జిల్లా టీం సెలక్షన్స్ మధురవాడ చంద్రపాలెం వాంబే కాలనీ రోడ్డు ద్రోణం రాజు కళ్యాణ మండపంలో గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. అండర్ 14 క్యాటగిరి విభాగంలో ఉమ్మడి విశాఖ జిల్లాకు సంబంధించి విశాఖ అనకాపల్లి తో పాటు ఎస్సార్ జిల్లాలకు చెందిన సుమారు 200 మంది వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు ఈ పోటీలలో తలపడ్డారు. చంద్రంపాలెం జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు రాజబాబు పోటీలను ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్ అమేచూర్ తైక్వాండో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బి ఆనందరావు, చంద్రపాలెం జిల్లా పరిషత్ హై స్కూల్ పిడి రాము పర్యవేక్షణలో జరిగిన ఈ పోటీలలో వైకాపా నాయకులు పిల్ల, బంగారు ప్రకాష్ బీజేపీ నాయకులు ప్రదీప్ కుమార్ బోయపాలెం హై స్కూల్ పీడీ అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు. అక్షయపాత్ర, విజయం స్కూల్ మధురవాడలు క్రీడాకారులకు భోజన వసతి కల్పించారు.

గిరిగ్రామాల్లో రగ్గులు, దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర - అనంతగిరి : మండలం, తాటిగూడ, మాలింగవలస, పాతకోట, దండబదు, బొడ్డచ్చేట్టు కాలనీ, అనంతగిరి పెద్దురు గ్రామాలకు చెందిన సుమారు 400 వందల మందికి పైగా వృద్దులకు, వికాలాంగులకు ఎస్బిఐ పెన్షనార్స్ అధ్యక్షులు టీఎస్ మూర్తి సెక్రటరీ కోటేశ్వరరావు ట్రెజరర్ కామేశ్వరరావు అసిస్టెంట్రై ట్రెజరర్ పీజీ ప్రసాద్ గారు అసోసియేషన్ సభ్యులు భాష గారు ఆత్మతృప్తి ట్రస్ట్ అధ్యక్షులు రాజయ్య గారు గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత బాలికలపాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లేశ్వరి సిఆర్‌పి రామకృష్ణ, మరియు డాక్టర్ పి రామకృష్ణ గారి ఆధ్వర్యంలో రగ్గులు పంపిణీ చేశారు. మున్ముందు మారెన్నో సేవకార్యక్రమాలు నిర్వహిస్తామని ట్రస్ట్ సభ్యులు తెలియజేసారు.

విజ్ఞాన్‌లో గణిత శాస్త్రవేత్త శ్రీనివాసరామానుజన్ జయంతి

విశాలాంధ్ర - కూర్మన్న పాలెం : ప్రముఖ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకుని విజ్ఞాన్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఏటా డిసెంబర్ 22న జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిచారు అతను 1887లో తమిళనాడులోని ఒక సామాన్య అయ్యంగార్ బ్రాహ్మణ కుటుంబంలో జన్మించాడు. రామానుజన్ పుట్టినరోజు సందర్భంగా బేసిక్ సైన్స్ అండ్ హ్యూమానిటీ విభాగం వారు వ్యాసరచన మరియు సుడోకు పోటీలను మొదటి సంవత్సరము చదువుతున్న విద్యార్థులకు అధిక సంఖ్య పాల్గొన్నారు.

మేడివాడ హైస్కూల్లో జాతీయ గణిత దినోత్సవం

విశాలాంధ్ర - రావికమతం : మండలంలో గల మేడివాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా జాతీయ గణిత దినోత్సవం గురువారం నిర్వహించడం జరిగింది. జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా పాఠశాలలోని మూడు నుండి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థిని విద్యార్థులందరికీ గణిత శాస్త్రవేత్తల పైన మరియు శ్రీనివాస రామానుజన్ పైన వ్యాసరచన పోటీలు, క్విజ్ పోటీలు, డ్రాయింగ్ పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు మేడివాడ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీమతి ఎం జయలక్ష్మి, గణిత ఉపాధ్యాయులు అప్పలనాయుడు, పద్మావతి వారి చేతుల మీదుగా బహుమతులను అందజేయడం జరిగింది. అలాగే గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ యొక్క సంఖ్య 1729 ఆకారంలో విద్యార్థులందరినీ నిలిచోబెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీమతి ఎం.జయలక్ష్మీ మాట్లాడుతూ విద్యార్థులందరూ కష్టపడి బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు నాగమణి, జయప్రభ, పద్మావతి, అన్నపూర్ణ, విశ్వనాథం, నాగేశ్వరరావు, రమణాజి, మహాలక్ష్మి నాయుడు, పాపారావు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ఓమిక్రాన్ బిఎఫ్ - 7 పై మంత్రి విడుదల రజిని సమీక్ష

- భయాందోళన చెందల్సిన అవసరం లేదు
- జాగ్రత్తలు పాటించండి

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : ఒమిక్రాన్ బీఎఫ్-7 వ్యాప్తి నేపథ్యంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి విడుదల రజిని గురువారం రాత్రి జీవీఎంసీ కాన్ఫరెన్స్ హాల్ నుండి రాష్ట్ర వ్యాప్తంగా కోవిడ్ పై అత్యున్నతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో కరోనా పరిస్థితి, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించారు. కొత్త వేరియంట్ వ్యాపించకుండా తీసుకోవాల్సిన చర్యలపై వైద్య ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి ఎం టి కృష్ణ బాబును ఆదేశించారు. కరోనా పరీక్షల సంఖ్య మరింత పెంచాలని, కరోనా కేసుల్లో జీనోమ్ సీక్వెన్సింగ్(జన్యు క్రమాల విశ్లేషణ) చేయించాలని, కరోనా వ్యాక్సిన్ ప్రికాషన్ డోసులను ప్రోత్సహించాలని మంత్రి రాష్ట్ర వ్యాప్తంగా వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ఉన్న అన్ని ఆసుపత్రుల్లో సౌకర్యాలు కల్పించాలని ,ఆసుపత్రుల్లో ఆక్సిజన్ సిలిండర్లు, వెంటిలేటర్లు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. మరోసారి ఆక్సిజన్ ప్లాంట్లో పనితీరుపై సమీక్ష నిర్వహించాలని కోరారు. ఆసుపత్రుల్లో పడకలు, మందులు, వ్యాక్సిన్లు అందుబాటులో ఉంచాలని, అవసరమైన మందులు, ధరలపై పర్యవేక్షించాలన్నారు. బహిరంగ ప్రదేశాల్లో మాస్కులు ధరించాలని, క్రిస్మస్, న్యూ ఇయర్, సంక్రాంతి పండగల నేపథ్యంలో మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కొత్త వేరియంట్ పట్ల అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ప్రజలకు సూచించారు. ఎలాంటి పరిస్థితులనైనా జగనన్న ప్రభుత్వం ఎదుర్కొంటుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలు ఎవరు భయాందోళన చెందాల్సిన అవసరం లేదని, తగిన జాగ్రత్తలు తీసుకుంటే మంచిదని సూచించారు. రాష్ట్రంలో ఇప్పటివరకు ఒక కేసు కూడా నమోదు కాలేదని, ఇతర రాష్ట్రాల్లో కేసులు నమోదు అవుతున్న నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ లో అప్రమత్త పై సమీక్ష నిర్వహించామన్నారు.

బైజూస్ అవకతవకలపై సీబీఐ విచారణ జరిపించాలి : బుద్ధ నాగజగదీష్

విశాలాంధ్ర - అనకాపల్లి : ముఖ్యమంత్రి జగన్ రెడ్డి దివాలా తీసిన సంస్థ బైజూస్ కు మార్కెటింగ్ మేనేజర్‌గా వ్యవహరి స్తున్నారని తక్షణమే సి.బి.ఐ విచారణ జరిపించాలని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు బుద్ధ నాగ జగదీష్ ప్రభుత్వాన్నిడిమాండ్ చేశారు. జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.బైజూస్ నాణ్యతకు ఎలాంటి సాధికారిత లేదని నిపుణులు నిర్ధారించలేదని అది నాణ్యమైన విద్యను అందిస్తుందని ఎక్కడ రుజువు కాలేదని నాగ జగదీష్ తెలిపారు. కంటెంట్ విషయంలోఎవరు అభిప్రాయాలు తీసుకోలేదని నిపుణులతో సంప్రదించలేదని ఒకవేళ సంప్రదించి ఉంటే అది బయట పెట్టాలని నాగ జగదీష్ డిమాండ్ చేశారు. ఎవరితో సంప్రదించకుండా ప్రభుత్వంలో ఉండే వారే దానిని నిర్ణయిస్తే అది వ్యాపార సంబంధ లావాదేవీతప్ప విద్యాపరమైన సంబంధం కాదని నాగ జగదీష్ అన్నారు. ప్రభుత్వం విద్యపై బైజూస్ పెత్తనాన్ని అంగీకరించ రాదన్నారు. వందల కోట్ల రూపాయల అమ్మబడి నిధులను బైజూస్ కి కట్టబెట్టడం సరి కాదని తక్షణం దీన్ని రద్దు చేయాలని దీనిపై పూర్తిస్థాయి విచారణ జరిపించాలని వైసీపీ ప్రభుత్వాన్ని నాగ జగదీష్ డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి జన్మదినం నాడు కూడా ట్యాబ్ ల పంపిణీ ముసుగులో తనకుతాను భారీ బర్త్ డే గిఫ్ట్ ఇచ్చుకున్న ఘనత జగన్ కి దక్కుతుందన్నారు. ముఖ్యమంత్రి మరో 420 కంపెనీ బైజూస్ తో చేతులుకలిపి చేపట్టిన ట్యాబ్ ల పంపిణీనే అందుకు నిదర్శనమని రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వఎయిడెడ్ పాఠశాలల్లోని 4,59,564మంది 8వ తరగతి విద్యార్థులు, ఉపాధ్యాయులకోసం చేపట్టిన 5,18,740ట్యాబ్ ల పంపిణీ ఆసాంతం కుంభకోణాల మయమేనని ట్యాబ్ లకొనుగోళ్లలోనే కంసమామ రూ.221కోట్లు స్వాహాచేశాడని నాగ జగదీష్ తెలిపారు. ఎం.ఆర్.పీ రూ.14,500ల ఉండి, అమెజాన్ లాంటి ఆన్ లైన్ సైట్లలో డిస్కౌంట్ పై రూ.11,999కి లభించే 8.7 అంగుళాల స్క్రీన్ సైజ్ ఉన్న ఏ7లైట్ శాంసంగ్ గెలాక్సీ ట్యాబ్ (మోడల్ ఎస్.ఎమ్.టీ.220) ని రూ.13,262కు కొన్నాడని ఆన్ లైన్ ద్వారా ఒక్కోట్యాబ్పై రూ.2,500 తగ్గుతున్నప్పుడు, 5లక్షల ట్యాబ్ లు ఒకేసారి కొంటే ఒక్కోట్యాబ్ రూ. 9వేలకే వచ్చేదని ఆలెక్కన రూ.9వేలకు లభించే ట్యాబ్ ని జగన్ రెడ్డి రూ.13,262కి కొని, ఏకంగా రూ.221 కోట్ల విలువైన భారీ బర్త్ డే గిఫ్ట్ కొట్టేశాడని నాగ జగదీష్ మండి పడ్డారు.పాఠ్యాంశాల బోధనకు విద్యార్థులు, వారి తల్లిండ్రుల్నిబోధన పేరుతో వేధిస్తున్న బైజూస్ సంస్థ తప్ప, మరే సంస్థ జగన్ రెడ్డికి దొరకలేదా? అని నాగ జగదీష్ ప్రశ్నించారు. బైజూస్ వేధింపులపై, నేషనల్ కమిషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్ (బాలలహక్కుల పరిరక్షణసంస్థ)కు ఫిర్యాదులు అందింది నిజంకాదా? అని నాగ జగదీష్ ప్రశ్నించారు. విలేకరుల సమావేశంలో పార్లమెంట్ కార్యదర్శి మల్ల గణేష్ పట్టణ ప్రధాన కార్యదర్శి కోట్ని రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.